TELANGANA RISING 2047


RNI.No. TELTEL/2010/32434

ఆదివారం తెలంగాణ

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 127 | ఆదివారం 13 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



'అతిథి దేవో భవ'.. బ్రిక్స్

అతిథులకు రాజసం ఉట్టిపడేలా భారతీయ ఆతిథ్యం

దేశ రాజధాని ఢిల్లీలో 18వ బ్రిక్స్ సదస్సు జరుగుతోంది. ఈ సందర్భంగా హాజరవుతున్న అతిథుల కోసం జైపూర్‌కు చెందిన ప్రముఖ సంస్థ అరుణ్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రత్యేక వెండి టేబుల్‌వేర్, కట్లరీని రూపొందించింది. ప్రాచీన భారతదేశంలో రాజులు, మహారాజుల విందుల్లో ఉపయోగించిన పాత్రలను గుర్తుచేసేలా రాజసం ఉట్టిపడే సంప్రదాయ డిజైన్లతో వీటిని తయారు చేశారు. భారతీయ, చైనీస్, రష్యన్ తదితర దేశాల వంటకాలను వడ్డించేందుకు అనువుగా దాదాపు 50 నుంచి 60 రకాల గిన్నెలు, ప్లేట్లు, స్పూన్లు, మూతలతో కూడిన కంటైనర్లను ప్రత్యేకంగా డిజైన్ చేశారు.

2



బ్రిక్స్‌లో కీలక పరిణామం..

సంయుక్త ప్రకటనపై ఏకాభిప్రాయం..

భారత్ ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. బ్రిక్స్ సభ్య దేశాలు సంయుక్త ప్రకటనపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ వెల్లడించింది. ఈ ప్రకటనను శనివారం నేతలు అధికారికంగా ఆమోదించే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, ముఖ్యంగా పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో బ్రిక్స్ దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. ఈ విభేదాలను అధిగమించి సంయుక్త ప్రకటనకు అంగీకారం కుదరడం భారత్‌కు కూడా కీలక దౌత్య విజయంగా భావిస్తున్నారు.

2



మోదీతో ఫొటో కోసం

ప్రతినిధుల సందడి.. పుతిన్, పెజెష్కియన్ ఏం చేశారంటే..

భారత్ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ సదస్సులో ఓ సరదా సన్నివేశం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి ఫొటో దిగేందుకు పలువురు ప్రతినిధులు ఆయన చుట్టూ చేరారు. అదే సమయంలో అక్కడ ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ వారికి చోటిచ్చేందుకు పక్కకు తప్పుకున్నారు. ఈ దృశ్యాలకు సంబంధించిన వీడియో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. న్యూఢిల్లీలో శుక్రవారం బ్రిక్స్ బిజినెస్ ఫోరంలో ఈ ఘటన జరిగింది. కార్యక్రమం సందర్భంగా మోదీ వద్దకు వచ్చిన కొందరు ప్రతినిధులు ఆయనతో ఫొటో దిగేందుకు ఆసక్తి చూపించారు.



బ్రిక్స్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు

- అందరినీ కలుపుకొనిపోయే భాగస్వామ్య వేదిక
- భారత్ బ్రిక్స్ అధ్యక్షత వహించడంలో 'మానవాభివృద్ధే కీలకం'
- ఒక ప్రత్యేక 'కంటిన్యూటీ అండ్ ఇంప్లిమెంటేషన్ మెకానిజం'
- 'న్యూఢిల్లీ డిక్లరేషన్'కు బ్రిక్స్ కూటమి ఏకగ్రీవ ఆమోదం
- యుద్ధం పరిష్కారం కాదు - చర్చలే మార్గం
- భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం

ఢిల్లీ వేదికగా జరుగుతున్న 18వ బ్రిక్స్ సదస్సు ప్రారంభ సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. బ్రిక్స్ కూటమి ఏ రకమైన పాశ్చాత్య లేదా ఇతర వర్గానికి వ్యతిరేకంగా పనిచేసే వేదిక కాదని, అందరినీ కలుపుకొనిపోయే భాగస్వామ్య వేదిక అని ప్రధాని స్పష్టం చేశారు. భారత్ బ్రిక్స్ అధ్యక్షత వహించడంలో 'మానవాభివృద్ధే కీలకం' అనే నమూనాను అనుసరిస్తోందన్నారు. మారుతున్న గ్లోబల్ పరిణామాలకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఇతర ప్రపంచ సంస్థలలో తక్షణ సంస్కరణలు చేపట్టాలని మోదీ పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాల) స్వరాన్ని మరింత బలపరచాలని కోరారు.



2లో

కేసీఆర్ హయాంలోని భూ

అక్రమాలను అసెంబ్లీ ముందు ఉంచుతాం



:కేసీఆర్ హయాంలో తెలంగాణలో పేదలకు అందాల్సిన ఆస్తులపై కన్నేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఆ భూములను కొల్లగొట్టేందుకు మాస్టర్ స్కెచ్ వేశారని పేర్కొన్నారు. 22ఏ సంబంధిత భూముల సమస్యలపై అసెంబ్లీలో లఘు చర్చను మంత్రి పొంగులేటి ప్రారంభించారు.ఆ మాస్టర్ స్కెచ్‌లో భాగమే ధరణిని తీసుకువచ్చారని ఆరోపించారు. ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ధరణిని తీసుకొచ్చారని అన్నారు.

2



హైదరాబాద్

డెవలప్‌మెంట్‌పై సమావేశం ఏర్పాటు చేయండి: సీఎంకు రాజాసింగ్ విజ్ఞప్తి

కొండా సురేఖకు అధిష్ఠానం

నుంచి పిలుపు



మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన కొండా సురేఖకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. ఢిల్లీకి వెంటనే రావాలని ఆమెకు అధిష్ఠానం పెద్దల నుంచి సందేశం అందింది. మంత్రి పదవి కోల్పోయిన కొండా సురేఖతో నిన్న (శుక్రవారం) తెలంగాణ పార్టీ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ స్వయంగా మాట్లాడారు. కొండా సురేఖకు కేబినెట్ స్థాయి పదవి ఇచ్చే యోచనలో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తుంది.

2



తెలంగాణ ఆర్థిక ప్రగతికి హైదరాబాద్ అత్యంత కీలక

ప్రాంతం: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ మహానగరానికి డీసెంట్రలైజ్డ్ అడ్మినిస్ట్రేషన్ ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. వేగంగా ఎదుగుతున్న హైదరాబాద్‌ను రాబోయే 20 నుంచి 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నగర పాలనను మార్చాల్సి ఉందన్నారు. శనివారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మరింత చేరువగా, సమర్థవంతంగా, సమన్వయంతో పరిపాలన అందించాలని తెలిపారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా నగర పాలనను తీర్చిదిద్దాలని చెప్పారు. క్యూర్ యాక్ట్– 2026 ప్రధాన ఉద్దేశం ఇదేనని ఆయన స్పష్టం చేశారు. 400 ఏళ్ల చరిత్ర కలిగిన హైదరాబాద్.. ఎన్నో రాజ వంశాలు, సంస్కృతులను కలుపుకుని ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగిందని గుర్తు చేశారు. చార్మినార్ నుంచి హైటెక్ సిటీ వరకు, మూసీ తీరం నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు.. హైదరాబాద్ ప్రయాణం గొప్ప పరిణామానికి నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

బ్రిక్స్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు

అందరినీ కలుపుకొనిపోయే భాగస్వామ్య వేదిక

భారత్ బ్రిక్స్ అధ్యక్షత వహించడంలో 'మానవాభివృద్ధే కీలకం'

ఒక ప్రత్యేక 'కంటిన్యూటీ అండ్ ఇంప్లిమెంటేషన్ మెకానిజం'

'న్యూఢిల్లీ డిక్లరేషన్'కు బ్రిక్స్ కూటమి ఏకగ్రీవ ఆమోదం

యుద్ధం పరిష్కారం కాదు - చర్చలే మార్గం

భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

ఢిల్లీ వేదికగా జరుగుతున్న 18వ బ్రిక్స్ సదస్సు ప్రారంభ సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. బ్రిక్స్ కూటమి ఏ రకమైన పాశ్చాత్య లేదా ఇతర వర్గానికి వ్యతిరేకంగా పనిచేసే వేదిక కాదని, అందరినీ కలుపుకొనిపోయే భాగస్వామ్య వేదిక అని ప్రధాని స్పష్టం చేశారు. భారత్ బ్రిక్స్ అధ్యక్షత వహించడంలో 'మానవాభివృద్ధే కీలకం' అనే నమూనాను అనుసరిస్తోందన్నారు. మారుతున్న గ్లోబల్ పరిణామాలకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఇతర ప్రపంచ సంస్థలలో తక్షణ సంస్కరణలు చేపట్టాలని మోదీ పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాల) స్వరాన్ని మరింత బలపరచాలని కోరారు. బ్రిక్స్ ప్రారంభమై రెండు దశాబ్దాలు పూర్తిచేసుకున్న సందర్భంలో, కూటమి సాధించిన ఏకాభిప్రాయాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో స్పష్టమైన ఫలితాలు సాధించే దిశగా తీసుకెళ్లాలని మోదీ సూచించారు. అన్ని నిర్ణయాలు, కార్యక్రమాలు సజావుగా ముందుకు సాగేందుకు బ్రిక్స్ లోపల ఒక ప్రత్యేక 'కంటిన్యూటీ అండ్ ఇంప్లిమెంటేషన్ మెకానిజం' ఏర్పాటు చేయాలని మోదీ ప్రతిపాదించారు.



'న్యూఢిల్లీ డిక్లరేషన్'కు బ్రిక్స్ కూటమి ఏకగ్రీవ ఆమోదం

సదస్సులో చారిత్రక ఘట్టం నమోదైంది. సదస్సులో భాగంగా రూపొందించిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్' కు కూటమిలోని సభ్య దేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపుతున్న పశ్చిమాసియా సంక్షోభంపైనా సభ్య దేశాల మధ్య స్పష్టమైన ఏకాభిప్రాయం వ్యక్తమైంది.

యుద్ధం పరిష్కారం కాదు - చర్చలే మార్గం

పశ్చిమాసియా పరిణామాలపై బ్రిక్స్ కూటమి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ఏ రకమైన సమస్యకూ యుద్ధం పరిష్కారం కాదని స్పష్టం చేసింది. శాంతిని నెలకొల్పడానికి నిరంతర చర్చలు, దౌత్య మార్గాలే ఏకైక పరిష్కారమని సభ్య దేశాలు తేల్చిచెప్పాయి.

'అతిథి దేవో భవ'.. బ్రిక్స్ అతిథులకు రాజసం ఉట్టిపడేలా భారతీయ ఆతిథ్యం

ఇంటర్నెట్ డెస్క్:

దేశ రాజధాని ఢిల్లీలో 18వ బ్రిక్స్ సదస్సు జరుగుతోంది. ఈ సందర్భంగా హాజరవుతున్న అతిథుల కోసం జైపూర్‌కు చెందిన ప్రముఖ సంస్థ అరుణ్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రత్యేక వెండి టేబుల్‌వేర్, కట్లరీని రూపొందించింది. ప్రాచీన భారతదేశంలో రాజులు, మహారాజుల విందుల్లో ఉపయోగించిన పాత్రలను గుర్తుచేసేలా రాజసం ఉట్టిపడే సంప్రదాయ డిజైన్లతో వీటిని తయారు చేశారు. భారతీయ, చైనీస్, రష్యన్ తదితర దేశాల వంటకాలను వడ్డించేందుకు అనువుగా దాదాపు 50 నుంచి 60 రకాల గిన్నెలు, ప్లేట్లు, స్పూన్లు, మూతలతో కూడిన కంటైనర్లను ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ప్రతి పాత్రను ఎంతో నైపుణ్యంతో రూపొందించి, అందమైన కళాకృతులతో అలంకరించారు. ప్రతి వస్తువుకు మెరుగైన మెరుపు, నాణ్యత వచ్చేలా 10 దశల్లో కోటింగ్, ఫినిషింగ్ ప్రక్రియను నిర్వహించారు. భారతదేశానికి వచ్చే విశిష్ట అతిథులను దైవ సమానులుగా భావించే 'అతిథి దేవో భవ' సంప్రదాయాన్ని ఈ ప్రత్యేక వెండి పాత్రలు ప్రపంచ దేశాల నేతలకు చాటిచెబుతున్నాయి. భారతీయ ఆతిథ్య సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా వీటిని ప్రత్యేక డిజైన్లతో తయారు చేశారు.అరుణ్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సీఈవో అరుణ్ పబువాల్ మాట్లాడుతూ.. ప్రముఖుల కార్యక్రమాలకు తమ టేబుల్‌వేర్‌ను అందించడం ఇదే తొలిసారి కాదన్నారు. 2023లో జరిగిన జీ20 సదస్సుతో పాటు పలు వీఐపీ కార్యక్రమాలు, దేశానికి వచ్చిన అధ్యక్షుల పర్యటనల్లోనూ తమ ఉత్పత్తులను ఉపయోగించినట్లు తెలిపారు. తమ కట్లరీలో ఆధునిక, సంప్రదాయ డిజైన్లు ఉన్నాయని చెప్పారు.కంపెనీ ఎండీ అంతర పబువాల్ మాట్లాడుతూ.. ఉత్పత్తుల నాణ్యతే తమ ప్రధాన ప్రత్యేకత అని తెలిపారు. పాత్రల తయారీలో నాణ్యత విషయంలో రాజీ పడబోమని చెప్పారు. పూత, డిజైన్, ఫినిషింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని, ఉత్పత్తుల తయారీ నుంచి డిస్పాచ్ వరకు మొత్తం 10 దశల్లో ఫినిషింగ్ ప్రక్రియ ఉంటుందని వివరించారు.

బ్రిక్స్‌లో కీలక పరిణామం.. సంయుక్త ప్రకటనపై ఏకాభిప్రాయం..

ఇంటర్నెట్ డెస్క్:

భారత్ ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. బ్రిక్స్ సభ్య దేశాలు సంయుక్త ప్రకటనపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ వెల్లడించింది. ఈ ప్రకటనను శనివారం నేతలు అధికారికంగా ఆమోదించే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, ముఖ్యంగా పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో బ్రిక్స్ దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. ఈ విభేదాలను అధిగమించి సంయుక్త ప్రకటనకు అంగీకారం కుదరడం భారత్‌కు కూడా కీలక దౌత్య విజయంగా భావిస్తున్నారు. సంయుక్త ప్రకటనలో ఏ ఒక్క దేశం పేరును ప్రత్యేకంగా ప్రస్తావించే అవకాశం లేదు. అయితే ఏ దేశమైనా ఏకపక్షంగా యుద్ధానికి దిగడాన్ని ఖండించే అంశాన్ని ప్రకటనలో చేర్చినట్లు సమాచారం. ఇరాన్, యూఏఈ రెండు బ్రిక్స్ సభ్య దేశాలే అయినప్పటికీ.. ప్రస్తుత గల్ఫ్ సంక్షోభంలో ఇరు దేశాల వైఖరులు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి . ఈ పరిస్థితుల్లో ఇరు దేశాలూ అంగీకరించే భాషను సంయుక్త ప్రకటనలో పొందుపరచడం బ్రిక్స్ దౌత్యవేత్తలకు పెద్ద సవాలుగా మారింది. బ్రిక్స్ అధ్యక్ష దేశంగా భారత్‌కు ఈ సదస్సు అత్యంత కీలకం. ఇరాన్‌తోనూ, యూఏఈతోనూ భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలను పక్కనపెట్టి బ్రిక్స్‌లో ఏకాభిప్రాయం సాధించేలా భారత్ చర్చలను ముందుకు నడిపించింది.

మోదీతో ఫొటో కోసం ప్రతినిధుల సందడి.. పుతిన్, పెజెష్కియన్ ఏం చేశారంటే..

ఇంటర్నెట్ డెస్క్:

భారత్ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ సదస్సులో ఓ సరదా సన్నివేశం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి ఫొటో దిగేందుకు పలువురు ప్రతినిధులు ఆయన చుట్టూ చేరారు. అదే సమయంలో అక్కడ ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ వారికి చోటిచ్చేందుకు పక్కకు తప్పుకున్నారు. ఈ దృశ్యాలకు సంబంధించిన వీడియో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. న్యూఢిల్లీలో శుక్రవారం బ్రిక్స్ బిజినెస్ ఫోరంలో ఈ ఘటన జరిగింది. కార్యక్రమం సందర్భంగా మోదీ వద్దకు వచ్చిన కొందరు ప్రతినిధులు ఆయనతో ఫొటో దిగేందుకు ఆసక్తి చూపించారు. ఓ ప్రతినిధి 'మీతో ఒక ఫొటో దిగొచ్చా' అని అడగ్గా.. మోదీ వెంటనే అంగీకరించారు. దీంతో మరికొందరు ప్రతినిధులు కూడా ఆయన చుట్టూ చేరారు. అందరూ కెమెరాకు పోజిచ్చేందుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో అక్కడ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ కూడా ఉన్నారు.ప్రతినిధులు మోదీ చుట్టూ చేరుతుండటంతో వారికి అవకాశం కల్పిస్తూ పుతిన్, మసూద్ పెజెష్కియన్ పక్కకు వెళ్లారు. ఫొటోకు పోజిస్తున్న సమయంలో మోదీ చేసిన సరదా వ్యాఖ్య అక్కడ నవ్వులు పూయించింది. మహిళా ప్రతినిధులను ఉద్దేశించి 'యూ ఆర్ లక్కీ, సో మెనీ లేడీస్' అని మోదీ అన్నారు. దీనికి వారు కూడా వెంటనే స్పందిస్తూ 'వుయ్ ఆర్ ఆల్ సో లక్కీ' అన్నారు. దీంతో మోదీతో పాటు అక్కడున్న వారంతా నవ్వుకున్నారు. ఫొటో సెషన్ ముగిసిన తర్వాత మోదీ వారికి ధన్యవాదాలు తెలిపారు.

కొండా సురేఖకు అధిష్ఠానం నుంచి పిలుపు

వరంగల్,

మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన కొండా సురేఖకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. ఢిల్లీకి వెంటనే రావాలని ఆమెకు అధిష్ఠానం పెద్దల నుంచి సందేశం అందింది. మంత్రి పదవి కోల్పోయిన కొండా సురేఖతో నిన్న (శుక్రవారం) తెలంగాణ పార్టీ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ స్వయంగా మాట్లాడారు. కొండా సురేఖకు కేబినెట్ స్థాయి పదవి ఇచ్చే యోచనలో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తుంది. వరంగల్ జిల్లాలోని గీసుకొండలో కొండా సురేఖ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె కుమార్తె సుస్మిత పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు పరకాల అసెంబ్లీ స్థానంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో పార్టీ క్రమశిక్షణ కమిటీ కొండా సురేఖను వివరణ కోరింది. ఈ సందర్భంగా కమిటీకి ఆమె రెండు లేఖలు రాశారు.ఈ వ్యవహారంపై క్రమశిక్షణ కమిటీ.. పీసీసీ చీఫ్‌కు నివేదిక అందించింది. ఈ నివేదికను పార్టీ అధిష్ఠానానికి తెలంగాణ పీసీసీ చీఫ్ అందించారు. ఈ నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమెను మంత్రి పదవి నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేశారు. అయితే తాను ఎమ్మెల్యేగా కొనసాగుతానని స్పష్టం చేశారు. నిత్యం ప్రజల మధ్య ఉంటానని పేర్కొన్నారు.
మరో వైపు ఫేస్‌బుక్ వేదికగా 'బిగ్ అప్డేట్ కమింగ్ సూన్' అంటూ ఆమె పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. అయితే దీంతో తనకు సంబంధం లేదని కొండా సురేఖ ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అలాంటి వేళ.. కొండా సురేఖను పార్టీ అధిష్ఠానం ఢిల్లీ రావాలంటూ సందేశం పంపడం వెనుక బలమైన కారణం ఉండి ఉంటుందనే ఓ ప్రచారం సాగుతోంది.

కేసీఆర్ హయాంలోని భూ అక్రమాలను అసెంబ్లీ ముందు ఉంచుతాం: పొంగులేటి

హైదరాబాద్,

:కేసీఆర్ హయాంలో తెలంగాణలో పేదలకు అందాల్సిన ఆస్తులపై కన్నేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఆ భూములను కొల్లగొట్టేందుకు మాస్టర్ స్కెచ్ వేశారని పేర్కొన్నారు. 22ఏ సంబంధిత భూముల సమస్యలపై అసెంబ్లీలో లఘు చర్చను మంత్రి పొంగులేటి ప్రారంభించారు.ఆ మాస్టర్ స్కెచ్‌లో భాగమే ధరణిని తీసుకువచ్చారని ఆరోపించారు. ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ధరణిని తీసుకొచ్చారని అన్నారు. నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య అర్ధరాత్రి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ధరణి వచ్చాక పేదలు అనేక కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.

తెలంగాణ భూములను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టారు..

ధరణి నిర్వహణ కాంట్రాక్ట్‌ను కూడా తమకు అనుకూలమైన సంస్థకే ఇచ్చారని మంత్రి పొంగులేటి చెప్పారు. తెలంగాణ భూములను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని ఆరోపించారు. తాకట్టు పెట్టిన భూములను మరో సంస్థకు బదిలీ చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ భూములను సొంత ఆస్తుల్లా ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్లు చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలోని అక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా తాము సభ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో ఉన్న నాయకులు.. మాజీ మంత్రులు.. ఎమ్మెల్యేలు కూడా ధరణిపై మాట్లాడారని చెప్పారు. ప్రభుత్వం మంచి చేస్తే మంచి చేయాలని.. కానీ విషం చిమ్మే సంస్కృతి సరికాదని పేర్కొన్నారు.

పేదల భూములను దోచుకునేందుకే ధరణిని తీసుకొచ్చారు..

'పేదల భూములను దోచుకునేందుకే ధరణిని తీసుకొచ్చారు. తప్పు చేసినోడు తల వంచుకుంటారని.. పాపం చేసినోడు పారిపోతారు. ఈరోజు శాసనసభ సాక్షిగా అదే అక్షరాలా నిజమైంది. ఈ భూములపై చర్చకు ముఖం చాటేయడం బీఆర్ఎస్ నేతలకు కొత్తేమీ కాదు. సభలో గందరగోళం సృష్టించి ఉద్దేశపూర్వకంగానే పారిపోయారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ శాఖలో భారీ స్కాం చేశారు. అడ్డగోలుగా నొక్కేసిన భూముల లెక్కలు చిన్నవి కాదు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి పారిపోవచ్చు.. కానీ నాలుగు కోట్ల ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది. తెలంగాణ కోసం అనేక మంది యువత ఆత్మబలిదానాలు చేశారు. యూపీఏ ప్రభుత్వం.. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను ప్రజలు ఎన్నుకున్నారు. పేదలకు పూర్తి హక్కులు వస్తాయని ప్రజలు కలలు కన్నారని.. కానీ తెలంగాణను వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారు. వారి ఆస్తులు.. బంధువుల ఆస్తులు పెంచుకునేందుకే తెలంగాణను వాడుకున్నారు.భూముల విషయంలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగింది. రెవెన్యూ శాఖ మొత్తం అప్పటి ముఖ్యమంత్రి కన్నుసైగల్లోనే నడిచింది. రెండోసారి కూడా రెవెన్యూ శాఖను కేసీఆర్ తన వద్దే ఉంచుకున్నారు' అని మంత్రి పొంగులేటి ధ్వజమెత్తారు.

భూ రికార్డులు, హక్కుల విషయంలో పారదర్శకత అవసరం..

'భారతీయ సంస్కృతిలో మట్టికి--మనిషికి విడదీయరాని బంధం ఉంది. భూమి కేవలం ఆస్తి కాదని.. రైతు చెమటకు ప్రతీక. కుటుంబ భవిష్యత్తుకు భూమే భరోసా.. ఆత్మగౌరవానికి నిలువెత్తు సాక్ష్యం. కష్టపడి కొనుగోలు చేసిన చిన్న స్థలమైనా.. పంట పొలమైనా ఎంతో విలువైనదే. తరతరాలుగా వారసత్వంగా వస్తున్న భూములతో కుటుంబాల అనుబంధం ఉంది. భూమికి సంబంధించిన ప్రతి నిర్ణయం అత్యంత బాధ్యతతో ఉండాలి. భూ రికార్డులు, హక్కుల విషయంలో పారదర్శకత అవసరం. సాంకేతికతతో భూ రికార్డుల ఆధునికీకరణ జరగాలి. చిన్న రైతులు, సామాన్యుల భూ హక్కులకు సంపూర్ణ రక్షణ కల్పించాలి. భూమి విషయంలో జరిగే చిన్న తప్పు.. కుటుంబ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. భూ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కీలకం. మట్టి మీద హక్కు అంటే.. కుటుంబ భవిష్యత్తుపై హక్కు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

మనిషిని ఆలోచింపజేసే శక్తి హిందీ సాహిత్యంలో ఉంది

-టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ





హైదరాబాద్,అన్వేషనేత్రం:

హిందీ కేవలం ఒక భాష మాత్రమే కాదని, అది భారతదేశంలోని కోట్లాది ప్రజల భావాలను, సంస్కృతిని, ఆలోచనలను ఒకరికొకరికీ చేరువ చేసే శక్తివంతమైన వారధి అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయుడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అన్నారు. "హిందీ దివాస్" వేడుకలో భాగంగా శనివారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, హైదరాబాద్ హిందీ జర్నలిస్ట్స్ సొసైటీ ఏర్పాటు చేసిన సభకు ఆయన విశిష్ట అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలోని వివిధ ప్రాంతాలు, భాషలు, సంస్కృతుల మధ్య అనుసంధానాన్ని పెంచడంలో హిందీ భాష కీలక పాత్ర పోషిస్తోందని ఆయన తెలిపారు. హిందీ భాషకు ఎంతో గొప్ప సాహిత్య సంపద ఉందని, కబీర్, తులసీదాస్, ప్రేమ్‌చంద్ వంటి మహనీయుల రచనలు భారతీయ సమాజాన్ని, మానవ విలువలను, సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించాయన్నారు. హిందీ సాహిత్యం మనిషిని ఆలోచింపజేసే శక్తిని కలిగి ఉందని విరాహత్ అలీ కొనియాడారు. భాష మన భావాలకు, పత్రిక మన గొంతుకకు బలాన్నిస్తే, స్వేచ్ఛా పత్రిక ప్రజాస్వామ్యానికి బలాన్ని ఇస్తుందని ఆయన స్పష్టం చేసారు. హిందీ భాష మరింత అభివృద్ధి చెందాలని, హిందీ పత్రికలు మరింత బలంగా ప్రజల పక్షాన నిలవాలని, దేశంలోని అన్ని భాషల పత్రికలు స్వేచ్ఛగా, నిర్భయంగా, బాధ్యతాయుతంగా పనిచేసే వాతావరణం ఏర్పడాలని విరాహత్ అలీ పేర్కొన్నారు.



అందరికి నమస్కారం ??



గౌరవ మీజ శ్రీ బస్వారాజ్ సారయ్య గారు మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గార్ల ఆదేశాలమేరకు త్వరలో వరంగల్ తూర్పు నియోజికవర్గంలోని 24 డివిజన్ లలో నూతన మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాళ్ల కమిటీలు వేయడం జరుగుతుంది.

ఇట్లు
నారగోని స్వప్న మురళి గౌడ్
వరంగల్ సిటీ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు

విజయవాడ లో డా.విశారదన్ మహారాజ్





దళిత యువకుడు పేరుపోగు క్రాంతి కుమార్ ఆత్మహత్యకు కారకుడైన విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజు ను ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసులో అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు (12.09.2026) విజయవాడ లో జరిగిన రాజ్ గా దీజ మైనార్టీ ప్రజాసంఘాల సమావేశంలో పాల్గొన్న డా .విశారదన్ మహారాజ్ గారు

బోయ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయినీ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని కుల వివక్షత తో జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ తాలూకాలోని రేపల్లె గ్రామంలో మాదిగల ఇండ్లు కూల్చి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లి దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ గారికి బాధితులతో కలిసి పిర్యాదు చేశారు

అనంతరం.... లి నాయకులు కొంకల భీమన్న మాదిగ, మల్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గారు సిఐటియు వెంకటస్వామి గారు. కర్షక కార్మిక నాయకుడు వివి నరసింహులు గారు వేణుగోపాల్ గద్వాల్ తాలూకా మాల మహానాడు అధ్యక్షులు మరియు ఐజ రాజు గార్లు మాట్లాడుతూ... నిన్న గద్వాల మండలం లిరేపల్లె గ్రామం మాదిగ సామాజిక వర్గానికి చెందిన రంగముని అదే గ్రామానికి చెందిన దీజ బోయ సామాజిక వర్గానికి చెందిన మహేశ్వరి గార్లు మేజర్లు కలిసి ప్రేమించుకొని పెళ్లి చేసుకోవడంతో..... ఈ ఈ అంటరాని వాడు మా గ్రామంలో వాళ్ల కులం వాళ్లుకేవలం 10 ఇండ్లు కూడా గ్రామంలెవు ఈ నాకొడుకులు మా అమ్మాయినీ చేసుకొంటాడా?లి అనీ జిర్రించు కోలేక అమ్మాయి సంబంధించిన బంధువులు ఉద్దేశ్య పూర్వకంగా వెనక ఉండి ఈ కుట్రకు పాల్పడ్డారన్నారు. కాబట్టి తక్షణమే బాధితులకు న్యాయం జరిగే విదంగా జిల్లా ఎస్పీ గారు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
లేదంటే త్వరలోనే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చెపడతామన్నారు,
ఈ కార్యక్రమం లో.... బి ఆర్ ఎస్ నాయకులు రాజు, వీర్రాు పరుశరామ్,కన్నా, కాంగ్రెస్ పార్టీ నాయకులుదీ= ఇమ్మనియేలు ప్రజా సంఘాల నాయకులు ఆశన్న, పరం జ్యోతి,తదితరులు పాల్గొని వినతి పత్రం సమర్పించారు.

మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపు

హనుమకొండ, అన్వేషనేత్రం :



పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణానికి హాని కలగకుండా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని ఈ సందర్భంగా కోరారు.
కార్యక్రమ వివరాలు:
తేదీ: 13-09-2026 (ఆదివారం)
సమయం: ఉదయం 10:30 గంటలకు
వేదిక: బాలసముద్రం క్యాంప్ కార్యాలయం, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం
ఈ పంపిణీ కార్యక్రమానికి భక్తులు, పర్యావరణ ప్రేమికులు, నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను స్వీకరించి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరపాలి

నిర్వాహకులకు డీఎస్పీ శివరాం రెడ్డి సూచనలు

నల్లగొండ, సెప్టెంబర్ 12 (అన్వేషనేత్రం ప్రతినిధి): గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి సూచించారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉత్సవాలు నిర్వహించనున్న నిర్వాహకులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా పోలీస్ శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, టూటౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి, వన్‌టౌన్ ఎస్ఐలు జి. ముత్తయ్య, జె. సైదులు, టూటౌన్ ఎస్ఐ సైదాబాబు, రూరల్ ఎస్ఐ శివప్రసాద్, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు, శాంతి కమిటీ సభ్యులు, హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



బుల్లెట్ ట్రైన్ సూర్యాపేటకు రావాలి

బుల్లెట్ ట్రైన్ 30వ రోజు దీక్షకు సంఘీభావం ప్రకటించిన సిటీ టాలెంట్ స్కూల్ పూర్వ విద్యార్థులు ప్రిన్సిపల్ మురళి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 12 (అన్వేషనేత్రం):

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కావాలి అంటూ శనివారం 30వ రోజు దీక్షలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు దీక్ష కొనసాగించగా వారికి సంఘీభావంగా సిటీ టాలెంట్ స్కూల్ పూర్వ విద్యార్థులు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి భారీగా ర్యాలీ తో బయలుదేరి శంకర్ విలాస్ మీదుగా రైతు బజార్లో నిర్వహిస్తున్నటువంటి బుల్లెట్ ట్రైన్ దీక్షకు మద్దతు ప్రకటిస్తూ సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రావాలని ప్రతి విద్యార్థి మేధావి వర్గం మొత్తం బుల్లెట్ ట్రైన్ వచ్చేంతవరకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహాన్ని అందించాలని వారు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మురళి మాట్లాడుతూ సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రావాలని గత 40 సంవత్సరాలుగా సూర్యాపేట ప్రజల ఆకాంక్ష కోరిక ఒకటేనని అలాగే సూర్యాపేటలో ఉన్న వివిధ పార్టీల రాజకీయ నాయకులు వ్యాపార విద్య వైద్య అన్ని రకాల మేధా వర్గ నాయకులు ఈ బుల్లెట్



ట్రైన్ సాధన కమిటీ మద్దతు తెలుపవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ టాలెంట్ స్కూల్ పూర్వ విద్యార్థులు అంతటి సాత్విక్, సుంకరబోయిన ఉదయ్ కుమార్, మరియు బుల్లెట్ ట్రైన్ జేఏసీ కమిటీ సభ్యులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







ఎలక్ట్రికల్ వాహనాలను వాడండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి.. ఆర్డీవో వేణుమాధవ్


సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :12 (అన్వేషనేత్రం):


భవిష్యత్ తరానికి ముందు చూపుగా ఎలక్ట్రికల్ వాహనాలు వాడి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆర్డీవో వేణుమాధవ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గాంధీ బొమ్మ విగ్రహం సమీపంలో జె.వి.ఆర్ ఈవి మొబిలిటీ బైక్స్, ఆటో షో రూమ్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న ఇంధన ధరలు, కాలుష్య సమస్యలకు ఎలక్ట్రిక్ వాహనాలు మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఎలక్ట్రిక్ బైకుల వినియోగంతో ఇంధన ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని



అన్నారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలపై అవగాహన పెంచుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వాటిని వినియోగించాలని మరియు ప్రజల యొక్క ఆరోగ్యాలను మేలు చేసిన వారిమి అవుతామని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జె వి ఆర్, రామసాని శ్రీనివాస్ నాయుడు, రామకృష్ణారెడ్డి, రాంబాబు, నిర్వాహకులు సింగశెట్టి నీరజ ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.








RNI.No. TELTEL/2010/32434
ఆవేదన నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

మనిషిని బట్టి మారుతున్న న్యాయం



మానవుడి జీవితంలో విలువైనవి ఏమంటే విద్య, ఆరోగ్యం వాటి తర్వాత డబ్బు. ప్రస్తుత కాలంలో డబ్బున్న వాడు కోట్లకు పడగెత్తడానికి ఎన్నో రకాల దుర్మార్గాలకు పాల్పడుతున్నాడు. కానీ సామాన్యుడికి మాత్రం అది సంపాదించడం ప్రతిరోజు సమస్యగా పరిణమించుతున్నది. ఆర్థిక సంస్థలైన బ్యాంకులు, జీవిత బీమా సంస్థలు కూడా పేదవాడిని చిన్నచూపు చూస్తాయి, పెద్దవాళ్లను అక్కున చేర్చుకుంటాయి. వాళ్లకు బడా పార్టీల నుండి కోట్ల రూపాయల డిపాజిట్లు అవసరం కావచ్చు. కానీ ప్రతిరోజు బ్యాంకులద్వారా చిన్నచిన్న లావాదేవీలు జరిపే సామాన్యుడు కూడా ముఖ్యమే. అయితే ఈ విషయంలో ప్రభుత్వం కూడా వివక్ష చూపిస్తుంది. బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలపట్ల ఉదారంగా వ్యవహరిస్తుంది. మామూలు వ్యక్తి పట్ల కర్కశంగా ప్రవర్తిస్తున్నది. ఎన్సిఎల్టి నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ 2016లో ఏర్పడిన ఒక ప్రాధికార సంస్థ. కార్పొరేట్ సంస్థలకు వచ్చే సివిల్ తగవులను రుణ సంబంధ సమస్యలను తీర్చుతుంది. 22,657 కోట్ల రూపాయల రుణానికి తన జేబు సంస్థ ఎస్ఎల్ గ్రూపు వారికి గ్యారెంటర్‌గా అంటే వ్యక్తిగత పూచీకత్తుగా సంతకం చేశాడు. తీసుకున్న రుణం తీర్చలేని పరిస్థితుల్లో సుభాష్ చంద్ర ఆ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది. ఈ విధంగా ఆ గ్రూపుకు రుణం ఇచ్చిన వారిలో జీవిత బీమా సంస్థ కెనరా, యూనియన్, ఆక్సిస్, హెచ్‌డిఎఫ్ సి బ్యాంకులు ఉన్నాయి ఎస్ఎల్ గ్రూపు తాను దివాలా తీసినట్లు ప్రకటించి తన రుణ విషయమై ఎన్సిఎల్టి సెటిల్మెంట్ కోరింది. మొన్న ఆగస్టు 26 నాడు ఎన్సిఎల్టి సంస్థ సమావేశమై ఆ రుణం మొత్తాన్ని రద్దు చేస్తూ సుభాష్ చంద్ర వద్ద ఉన్న కేవలం 6.25 కోట్ల రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని తీర్పు ఇచ్చింది. మరొక పాతిక లక్షల రూపాయలు ఖర్చుల నిమిత్తమై చెల్లించాలి. సుభాష్ తన ఖాతాలో అంతకుమించి డబ్బులు లేవని చూపించాడు. రుణాన్ని రద్దు చేస్తూ కేవలం 0.03% చెల్లిస్తే సరిపోతుందని ఎన్సిఎల్టి సెటిల్మెంట్ తీర్పు చెప్పింది. ఇందుకు సభ్యుల్లో 80.81 శాతం అనుకూలంగా ఓటు వేయడం ఆశ్చర్యకరం. రుణదాతలైన ఎల్ఐసి, ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు అన్నీ వ్యతిరేకించినా ఫలితం లేకపోయింది. ఇప్పుడు వారు కోర్టుకు వెళ్లే ఆలోచనతో ఉన్నారు. ఎన్సిఎల్టికి కార్పొరేట్ సంస్థలపై ఎందుకింత ప్రేమ? సుభాష్ బిజెపి ఎంపి కావడం వల్లనేనా? పారిశ్రామికవేత్తలకు, మీడియా దిగ్గజాలకు, కార్పొరేట్ సంస్థలకు ఎర్రతివాచిపరచి వారి వందల వేల కోట్ల రుణాలు కొట్టివేస్తూ ఇస్తున్న తీర్పులు దేశంలో సగటు మనిషిని ఆశ్చర్యంలో ముంచెత్తుతున్నాయి. పేదవాడు లేదా సామాన్యుడు ఒక నెల ఇఎంఐ కట్టకపోయినా లేదా ఆలస్యమైనా జరిమానా వేయడం, జప్తులు చేయడం లాంటివి చేసే బ్యాంకులు బడాబాబుల వద్ద చేతులెత్తేస్తున్నాయి, మోకరిల్లుతున్నాయి. అసలు ఈ రుణమాఫీ సెటిల్మెంట్ కూడా చాలా వ్యూహాత్మకంగా జరిగినట్లు తెలుస్తోంది. ఆయనకు అనుకూలంగా ఓటు వేసిన 80.81 శాతం మందిలో 60 శాతం మంది ఆయన గ్రూపు కంపెనీల సభ్యులే. వారు సహజంగానే సుభాష్ చంద్ర రుణమాఫీకి అనుకూలంగానే ఓటు వేసి తమ మద్దతు తెలిపారు. వ్యతిరేకించిన వారిలో కేవలం ఎల్ఐసి, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు. అవి ఈ రకమైన వేల కోట్ల నష్టం భరించడానికి సిద్ధంగా లేవు. అందుకే అవి న్యాయం కోసం కోర్టుల తలుపు తట్టబోతున్నాయి. ఒక సంవత్సరం క్రితం పారిశ్రామికవేత్త మాజీ ఎంపి టి సుబ్బరామిరెడ్డి విషయంలో కూడా ఎన్సిఎల్టి ఇదే విధంగా ప్రవర్తించింది. ఆయన గాయత్రీ ప్రాజెక్టుల అధినేత. ఆ సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని సిబ్బందికి జీతాలు చెల్లించే పరిస్థితి లేదని చెప్పి దివాలా తీసినట్లు బ్యాంకులకు తెలిపింది. బ్యాంకుల నుండి రూ. 8100 కోట్ల రుణం తీసుకోగా ఎన్సిఎల్టి మాత్రం రూ. 5700 కోట్లు మాఫీ చేస్తూ కేవలం రూ. 2400 కోట్లు చెల్లిస్తే చాలు అంటూ వన్ టైం సెటిల్మెంట్ కింద తీర్పు చెప్పింది. మరిన్ని కనుగొనండి దక్షిణాసియా నెట్‌వర్క్‌లో చేరండి తాజా వార్తలు చూడండి లైఫ్ స్టైల్ ూశ్రీంశీ =ఱఎ – 'జిడిపి వృద్ధి' అందరికీ అందుతుందా? రుణాలు ఇచ్చిన కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిస్సహాయంగా తీర్పును అమలు చేశాయి. సామాన్యుడికి సెక్యూరిటీ మొత్తం పై 80% మాత్రమే రుణం మంజూరు చేసే బ్యాంకులు 8100 కోట్లు మంజూరు చేసేటప్పుడు ఏ సెక్యూరిటీ పెట్టుకో లేదా ఎందుకింత పక్షపాతం? ఇది కేవలం బడా బాబుల పరకే పరిమితమా? లిక్కర్ డాన్ విజయ్ మాల్యా విషయంలోనూ అదే జరిగింది. విదేశాలలో విలాసాలలో మునిగితేలుతున్న మాల్యాను కనీసం మన దేశానికి కూడా తిరిగి రప్పించలేక పోతున్నాయి మన చట్టాలు. పైగా తాను రూ. 6,203 కోట్ల రూపాయలు బాకీ పడితే తన నుండి రూ. 14,100 కోట్లు వసూలు చేశారని మాల్యా ఆరోపిస్తున్నాడు, వాపోతున్నాడు. సామాన్యుడి ప్రతి పైసాకు వడ్డీతో సహా ముక్కుపిండి వసూలు చేసే బ్యాంకులు పలుకుబడి గల పెద్ద మనుషుల విషయంలో చాలా ఉదారంగా ప్రవర్తించడం దారుణం. చివరకు ఈ ఎగవేయబడ్డ లేక అధికారికంగా రుణమాఫీ అయిన డబ్బు మొత్తం పేదలకు భారం అవుతుంది. వారు అందించే ప్రతి సర్వీసుకు చార్జీలు పెంచి వినియోగ దారుడిపై అదనపు భారం వేస్తారు. అంటే బడా బాబులు ఎగ్గొట్టే డబ్బులు పేదలు చెల్లించాల్సి వస్తుందన్నమాట. ఎన్సిఎల్టి ధర్మాసనం –ఐదుగురు సభ్యులతో కూడిన బెంచ్ మొదటి సెటిల్మెంట్ తీర్పును తాత్కాలికంగా నిలిపివేసింది. కానీ భవిష్యత్తులో ఆ బెంచ్‌పై ఎన్ని రాజకీయ ఒత్తిడులు ఉంటాయో, అది ఏ రకమైన సెటిల్మెంట్ చేస్తుందో వేచిచూడాల్సిందే.

భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

న్యూఢిల్లీ :

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్టీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్టీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

చర్యలు ప్రారంభించిన టిసిఎస్

న్యూఢిల్లీ :

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10–15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్ల దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.



కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

RNI.No. TELTEL/2010/32434
ఆవేదన నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

అమరావతి :

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎన్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎన్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.



అర్హులందరికీ సంక్షేమం.. ఇదే మా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం.
-ఆత్రం సుగుణక్క, డీసీసీ అధ్యక్షురాలు, కుమురంభీమ్ ఆసిఫాబాద్

మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..



-మీ ఆత్రం సుగుణక్క,డీసీసీ అధ్యక్షురాలు,
కుమురంభీమ్ ఆసిఫాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మట్టి వినాయకుడిని అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

పర్యావరణహితమైన మట్టి గణపతులనే పూజిద్దాం -- బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు

హైదరాబాద్, అన్వేషనేత్రం :

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలో పర్యావరణహితమైన మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారిని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మర్యాదపూర్వకంగా కలసి, పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పలువురు శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు) మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ వినాయక చవితి పండుగ సందర్భంగా రసాయనాలతో తయారు చేసిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులుగా, పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్టించి పూజించాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణ -- జల కాలుష్య నివారణ: మట్టి వినాయకుల వినియోగం ద్వారా నదులు, చెరువులు, జలాశయాలు కలుషితం కాకుండా కాపాడుకోవచ్చని, జల పరిరక్షణతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు.

సంప్రదాయాలకు ప్రాధాన్యత: బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నామని, మట్టి విగ్రహాలను వాడటం ద్వారా మన సాంప్రదాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందన్నారు.

సామాజిక బాధ్యత: పర్యావరణాన్ని పరిరక్షించడం అనేది సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ స్పృహను పెంపొందించుకుంటూ, ప్రజలందరూ సురక్షితంగా, పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు



ఐజేయూ డివిజన్ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్‌కు సన్మానం



ఆత్మకూరు, అన్వేషనేత్రం :

ఆత్మకూరు మండల రిపోర్టర్ పెరుమాండ్ల శ్రీనివాస్ ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ), పరకాల డివిజన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా ఆత్మకూరు మండల జర్నలిస్ట్ పరపతి సంఘం సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు ముదిగిరి ఓదేలు, ఆత్మకూరు జర్నలిస్ట్ పరపతి సంఘం అధ్యక్షులు పొగాకుల అనిల్, ఉపాధ్యక్షులు సయ్యద్ వలి, జాయింట్ సెక్రటరీ కోల రాజేందర్, సలహాదారులు వంగేటి ప్రభాకర్, తోగరు కరుణాకర్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహిద్దాం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ

భూపాలపల్లి, అన్వేషనేత్రం :

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. విగ్రహ ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



పోలీస్ శాఖ జారీ చేసిన ముఖ్యమైన నిబంధనలు: ఇంటిమేషన్ ఫారం తప్పనిసరి: గణేష్ విగ్రహ ప్రతిష్టాపన, నిమజ్జన ఊరేగింపుకు సంబంధించిన వివరాలను తెలంగాణ పోలీస్ అధికారిక పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయాలి. విద్యుత్ భద్రత: అనధికారిక విద్యుత్ కనెక్షన్లను వినియోగించరాదు. ఎ.+.్యా.ణ.జ.ా. ద్వారా మాత్రమే అధికృత విద్యుత్ కనెక్షన్ పొందాలి. డీజేలకు అనుమతి లేదు: సౌండ్ సిస్టమ్స్ కోసం డీజేలను ఉపయోగించరాదు. లౌడ్‌స్పీకర్లను కేవలం 2 బాక్స్ టైప్ స్పీకర్లకు మాత్రమే పరిమితం చేయాలి. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్‌స్పీకర్ల వినియోగం పూర్తిగా నిషేధం. జజుఎ కెమెరాలు తప్పనిసరి: ప్రతి గణేష్ మంటపం వద్ద జజుఎ, వీడియో కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలి. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

ఎన్నో ఏళ్ల కల...ఎమ్మెల్యే జీఎంర్ గారితో సాకారం ఇక హెల్బ్ బ్రిడ్జి పనుల జోరు!

ఎన్నో ఏళ్ల కల..ఎన్నో ఏళ్ల నిరీక్షణ..ఎన్నో ఏళ్ల కన్నీళ్లకుఇక తెరపడినట్టే
రెండు మండలాల ప్రజల చిరకాల కోరిక అయిన హై లెవల్ బ్రిడ్జి, బీటీ రోడ్డు మంజూరు చేయించడమే కాదు పనుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన మన ప్రియతమ నాయకుడు,దేవరకద్ర శాసన సభ్యులు శ్రీ జి. మధుసూదన్ రెడ్డి జీఎంర్ గారికి అడ్డాకుల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.
ఏళ్లుగా బ్రిడ్జి లేకపోవడంతో వాగు పొంగితే చాలు.
గ్రామాలకు రాకపోకలు బంద్
రైతులకు అవస్థలు
విద్యార్థులకు ఇబ్బందులు
అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాల మీదకు వచ్చిన పరిస్థితులు
మూగజీవులు, పశువులు వాగు దాటుతూ ఎన్నో ప్రమాదాలు
ప్రజల ఈ కష్టాన్ని చూసి ఊరుకోలేదు మన ఎమ్మెల్యే జీఎంర్
ప్రజల సమస్యను తన సమస్యగా తీసుకున్నారు..అధికారుల దృష్టికి తీసుకెళ్లారు..ప్రభుత్వ పెద్దలకు బ్రిడ్జి ఆవశ్యకతను వివరించారు..ప్రజల తరఫున గట్టిగా కొట్లాడారు.. పట్టుబట్టారు.. నిధులు మంజూరు చేయించారు..
ఇదే జీఎంర్ అంటే..
సమస్య కనిపిస్తే స్పందించడం కాదు..
సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం!గత పదేళ్లు అధికారంలో ఉన్న పాలకులు పెద్ద పెద్ద మాటలు చెప్పుకుంటూ కాలం గడిపారు. ప్రజల మౌలిక సమస్యలు మాత్రం అలాగే మిగిలిపోయాయి. చెక్‌డ్యామ్‌లు కట్టామని చెప్పుకోవడం కాదు...,ప్రజల జీవితాలను మార్చే బ్రిడ్జిలు, రోడ్లు కూడా కట్టాలి!కాంగ్రెస్ ప్రజాపాలనలో రెండున్నరేళ్లలోనే జీఎంర్ గారు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కారం దిశగా తీసుకెళ్లారు.
మాట ఇచ్చిండు.. మర్చిపోలేదు!
ప్రజలు అడిగింది.. సాధించి చూపించాడు!
జీఎంర్ చొరవతో అభివృద్ధికి కొత్త బాట
అభివృద్ధి అంటే మాటలు కాదు.. చేతల్లో కనిపించాలి. అది చేసి చూపిస్తున్న నాయకుడు మన జీఎంర్ ఈ అభివృద్ధి కోసం చేసిన కృషికి ఎప్పటికీ రుణపడి ఉంటామని అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకులు మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఔర్ ఏక్ బార్ జీఎంర్
టీం జీఎంర్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మట్టి వినాయకుడిని అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

పర్యావరణహితమైన మట్టి గణపతులనే పూజిద్దాం -- బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు





హైదరాబాద్, అన్వేషనేత్రం:

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలో పర్యావరణహితమైన మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారిని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మర్యాదపూర్వకంగా కలసి, పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు.
ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పలువురు శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు) మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ వినాయక చవితి పండుగ సందర్భంగా రసాయనాలతో తయారు చేసిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (ూూూ) విగ్రహాలకు బదులుగా, పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్టించి పూజించాలని సూచించారు.
పర్యావరణ పరిరక్షణ -- జల కాలుష్య నివారణ: మట్టి వినాయకుల వినియోగం ద్వారా నదులు, చెరువులు, జలాశయాలు కలుషితం కాకుండా కాపాడుకోవచ్చని, జల పరిరక్షణతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు.
సంప్రదాయాలకు ప్రాధాన్యత: బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నామని, మట్టి విగ్రహాలను వాడటం ద్వారా మన సాంప్రదాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందన్నారు. సామాజిక బాధ్యత: పర్యావరణాన్ని పరిరక్షించడం అనేది సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ స్పృహను పెంపొందించుకుంటూ, ప్రజలందరూ సురక్షితంగా, పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు ముఖ్య సమాచారం

రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం
ప్రధాన అంశం:
అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు, పోలీసులపై అవమానకర వ్యాఖ్యలు మరియు విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై జరిగిన దాడులను ఖండిస్తూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత నాయకులు పాల్గొంటారూ. ఈ కార్యక్రమంలో కవ్వంపల్లి సత్యనారాయణ గారు
మానకొండూరు శాసనసభ్యులు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్
రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ చల్లా నరసింహారెడ్డి గారు
మాజీ శాసనసభ్యులు,మహేశ్వరం నియోజకవర్గశీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఖూ= గారు
పాల్గొంటారు
కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు
రంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జులు, శాసనసభ్యులు, అధికార ప్రతినిధులు అనుబంధ సంఘ అధ్యక్షులు, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి, మండల స్థాయి, డివిజన్ సాయి నాయకులు, దళిత కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి.
ఉదయం 10:00 గంటలకులి
తుక్కుగూడ ూ== ఎగ్జిట్ వైస్రాయి హోటల్ పక్కనలి
అందరం కలిసి --- నిరసనను విజయవంతం చేద్దాం
ఇట్లు
క్యారగారి శ్రీధర్
రంగారెడ్డి జిల్లా – చైర్మన్
టీపిసీసీ – ఎస్సీ డిపార్ట్మెంట్





తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హైద్రాబాద్, అన్వేషనేత్రం :

అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి (ఝాన్సమ్మ) ని శుభాకాంక్షలు తెలిపారు.కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో మండల నాయకులు, యువజన నాయకులుమఝ్రూమ్ రవీందర్, భిక్షపతి, నాగరాజు, పాలకుర్తి యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్, మధుసూదన్, వెన్నం శ్రీనివాస్, బొమ్మరబోయిన శివకుమార్, పనస శ్రీనివాస్ గౌడ్, జలగం సోమయ్య, శ్రీనివాస్, సోషల్ మీడియా నాయకులు నరేందర్, శివ తదితరులు హైదరాబాద్ బంజారా హిల్స్ తన నివాసంలో ఝాన్సమ్మ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కొడకండ్ల మండల అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలి.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



హైద్రాబాద్ అన్వేషనేత్రం:

వ్యవసాయంలో రసాయన పురుగుమందుల (ఫెస్టిసైడ్స్) వాడకాన్ని నియంత్రించేందుకు, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక ప్రత్యేక చట్టాలు, నిబంధనలు పథకాలను అమలు చేస్తోంది అని అసెంబ్లీ సమావేశంలో యశస్విని రెడ్డి అన్నారు.

మల్లికార్జున ఖర్గేను కలిసిన మధుయాష్కి గౌడ్

ఏఐపిసి చైర్ పర్సన్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపిన మధుయాష్కి గౌడ్

హైదరాబాద్,అన్వేషనేత్రం:

ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్ పర్సన్ గా నియమితులైన మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే ని బెంగళూరులోని వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఖర్గే కి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించిన మధుయాష్కి.. తనపై ఎంతో నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వివిధ రంగాల్లోని వృత్తి నిపుణులు, మేధావులను కాంగ్రెస్ పార్టీకి అనుసంధానం చేస్తూ.. వారందరినీ జాతీయస్థాయిలో ఒకే వేదికపై తీసుకువచ్చే విషయాలపై ఈ సందర్భంగా ఖర్గే గారు మధుయాష్కి కి దిశానిర్దేశం చేశారు.



మంత్రి ఉత్తమ్ ఆధ్వర్యంలో కోదాడలో "మెగా జాబ్ మేళా"


ఈ నెల 19 న కోదాడ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన "మెగా జాబ్ మేళా" పై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ తో పాటు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవార్, ఎస్.పి నరసింహ పరిశ్రమల శాఖా తదితర శాఖాధికారులు సమీక్షా సమావేశంలో



పాల్గొన్నారు.
ఈ నెల 19న కోదాడలో మెగా జాబ్‌మేళా
కోదాడ సి.సి. రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో జాబ్‌మేళా నిర్వహణ
ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జాబ్‌మేళా
నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు నిరంతర కృషి
అర్హులైన యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి
ఒక్క ఉద్యోగం యువత జీవితాన్నే కాదు... కుటుంబ భవిష్యత్తునూ మారుస్తుంది
అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు యువత ముందుకు రావాలి
యువత ప్రతిభకు, నైపుణ్యానికి తగిన అవకాశాలు కల్పించడమే లక్ష్యం
కోదాడ మెగా జాబ్‌మేళా ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేక సమీక్ష
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం
సమీక్షలో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతీ రెడ్డి
సూర్యాపేట కలెక్టర్, ఎస్పీ, సింగరేణి, పరిశ్రమల శాఖ అధికారుల హాజరు
కోదాడ, హుజూర్‌నగర్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధుల హాజరు
ప్రతి నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా సమాచారం చేరేలా ప్రచారం చేపట్టాలి: ఉత్తమ్
హుజూర్‌నగర్ మెగా జాబ్‌మేళా స్ఫూర్తితో కోదాడలో విస్తృత ఏర్పాట్లు
హుజూర్‌నగర్ జాబ్‌మేళాకు దాదాపు 40 వేల మంది నమోదు
హుజూర్‌నగర్ జాబ్‌మేళాలో 20,463 మంది ఇంటర్వ్యూలకు హాజరు
కోదాడ జాబ్‌మేళా యువత కలలకు కొలువు దారి కావాలి
తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించి జాబ్‌మేళాకు పంపాలి

హ్యాట్సఫ్ వకీల్ సాబ్

దేవరకద్ర ఇక వెనుకబడే ప్రాంతం కాదు పరిశ్రమలు పరుగులు తీసే ప్రాంతం!
ఉద్యోగం కోసం దేవరకద్ర యువత బయటకు వెళ్లడం కాదు...ఉద్యోగాల కోసం కంపెనీలే దేవరకద్రకు రావాలి!బ్రహ్మోస్ నుంచి ఇండస్ట్రియల్ కారిడార్ వరకు..డ్రై పోర్ట్ నుంచి వేలాది ఉద్యోగాల వరకు..దేవరకద్ర భవిష్యత్తును మార్చే బిగ్ విజన్‌కు ఇదే శ్రీకారం!మాటలు చెప్పడం కాదు.. పెట్టుబడులు తీసుకురావాలి.హామీలు ఇవ్వడం కాదు.. ఉద్యోగాలు సృష్టించాలి.రాజకీయాలు చేయడం కాదు.. దేవరకద్ర భవిష్యత్తు నిర్మించాలి.
ఇదే జీఎంర్ ఆలోచన...ఇదే జీఎంర్ లక్ష్యం
తెలంగాణను గ్లోబల్ ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా దాదాపు ?70,000 కోట్ల పెట్టుబడులు, భారీ పరిశ్రమలు, డేటా సెంటర్లను రాష్ట్రానికి తీసుకువస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి,ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు.ఆ పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు దేవరకద్ర గడ్డకు కూడా అందాలన్నదే +వీ= సంకల్పం.శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కేవలం గంట ప్రయాణ దూరం..జడ్చర్ల--పెబ్బేరు మధ్య 68 కి.మీ వ్యూహాత్మక ప్రాంతం..
రెండు జాతీయ రహదారులు..
మూడు రాష్ట్రాలకు అనుసంధానం..
ఇన్ని అవకాశాలు ఉన్న దేవరకద్రను పరిశ్రమల కేంద్రంగా ఎందుకు మార్చకూడదు?అందుకే దేవరకద్ర ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం.బ్రహ్మోస్...దేవరకద్రకు మరో మైలురాయిగా,మరో చారిత్రాత్మక అడుగు!ణ=ణా/ణ=ణా ఆధ్వర్యంలో బ్రహ్మోస్ క్షిపణి ప్రాజెక్టు కోసం సుమారు 416 ఎకరాల భూమి కేటాయింపు జరగడం మన ప్రాంత పారిశ్రామిక భవిష్యత్తుకు గొప్ప ముందడుగు.
ఇది కేవలం ఒక ప్రాజెక్టు కాదు దేవరకద్ర పారిశ్రామిక భవిష్యత్తుకు వేసిన బలమైన పునాది!అలాగే గతంలో ప్రతిపాదించిన డ్రై పోర్ట్‌ను దేవరకద్రలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరాం.ఎందుకంటే...,రోడ్లు ఉన్నాయి
రాష్ట్రాల అనుసంధానం ఉంది
ఎయిర్‌పోర్ట్‌కు చేరువలో ఉంది.
ప్రభుత్వ భూమి ఉంది..
పారిశ్రామిక అవకాశాలు ఉన్నాయి..
ఇక కావాల్సింది ఒక్కటే..సరైన ప్రణాళిక, బలమైన సంకల్పం, నిరంతర ప్రయత్నం!
పరిశ్రమ వస్తే ఉద్యోగం వస్తుంది
ఉద్యోగం వస్తే యువత భవిష్యత్తు మారుతుంది..యువత భవిష్యత్తు మారితే దేవరకద్ర ముఖచిత్రమే మారుతుంది!ఇదే మా రాజకీయ లక్ష్యం కాదు
ఇదే మా ప్రాంత భవిష్యత్తు లక్ష్యం!ఒకవైపు పెట్టుబడులు తీసుకురావడానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కష్టపడుతుంటే.. మరోవైపు రాజకీయ ప్రయోజనాల కోసం ఇన్వెస్టర్లను భయపెట్టేలా అసత్య ప్రచారాలు చేయడం సరికాదు.పెట్టుబడిదారులను భయపెట్టే రాజకీయాలు దేవరకద్రకు వద్దు
యువతకు ఉద్యోగాలు తెచ్చే రాజకీయాలే కావాలి!రాజకీయాలు వస్తాయి.. పోతాయి..
కానీ దేవరకద్ర యువత భవిష్యత్తు శాశ్వతం!దేవరకద్ర కోసం మాట కాదు పని!
యువత కోసం హామీ కాదు ఉద్యోగం!
అభివృద్ధి కోసం నినాదం కాదు కార్యాచరణ!దేవరకద్రను పరిశ్రమల గడ్డగా మార్చే వరకు ఈ పోరాటం ఆగదు!అభివృద్ధి కోసం జీఎంర్ అడుగు
పెట్టుబడుల కోసం జీఎంర్ ప్రయత్నం
ఉద్యోగాల కోసం జీఎంర్ పోరాటం
దేవరకద్ర భవిష్యత్తు కోసం జీఎంర్ నాయకత్వం!
బ్రో ఏక్ బార్ జీఎంర్
టీం జీఎంర్





తెలంగాణ సాంస్కృతిక కళాకారుల పట్ల ప్రజాప్రభుత్వం సానుకూలంగా ఉందని మండలిలో మంత్రి జూపల్లి కృష్ణారావు గారు పేర్కొన్నారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ గారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే విధంగా వారి పేరిట ఎకరం భూమి ఇచ్చే ప్రతిపాదన పరిశీలనలో ఉందని తెలిపారు. వారు కుమార్తె వెన్నెల గారికి సాంస్కృతి సారథి చైర్‌పర్సన్‌గా నియమించామన్నారు. కళాకారులకు పీఎఫ్, బీమా, హెల్త్ కార్డులు, టీఏ, డీఏ వంటివి ఇచ్చేందుకు కృషిచేస్తున్నామన్నారు. మరో రెండున్నరేళ్ల కాలంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కళాకారులకు రవాణ సదుపాయం సమకూరుస్తామన్నారు.

మహానగరంలో గణేశ్ ఉత్సవాలు

హైదరాబాద్ మహానగరంలో గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. గణేశ్ ఉత్సవాలు పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు. శాసనసభ ఆవరణలోని మండలి సమావేశ మందిరంలో హైదరాబాద్ మహానగరంలో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, మహమ్మద్ అజారుద్దీన్ గారు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి గారు, నగర ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ, సైబరాబాద్






మున్సిపల్ కార్పొరేషన్ సీఎంసీ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎంఎంసీ హైడ్రా కమిషనర్లు, పోలీసు ఉన్నతాధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. హైదరాబాద్ నగరం ప్రశాంతంగా ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. గణేశ్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు సాఫీగా సాగేందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలని కోరారు. ఈ ఉత్సవాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని నిర్వాహకులకు తెలిపారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గణేశ్ ఉత్సవాలకు సంబంధించి గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామని చెప్పారు. నిర్వాహకుల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి తానే సమీక్ష నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి గారు తెలిపారు. గణేశ్ మండపాలకు అతిథులను ఆహ్వానించిన సందర్భాల్లో ఆ వివరాలను నిర్వాహకులు స్థానిక కమిషనరేట్ కు అందించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడంతో పాటు అనుకోని పరిణామాలు జరిగినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు నిర్వాహకులు అందించే సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని, అయితే, మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని చెప్పారు.

ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్, బందోబస్తు నిర్వహణకు సులభంగా ఉంటుందని అన్నారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మలకు ఏర్పాటు చేసినట్లే గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు. నిమజ్జన ప్రక్రియ సాఫీగా చెరువుల వద్ద చుట్టూ క్రేన్లను ఏర్పాటు చేయడానికి అనుగుణంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ అన్న గారి మరియు ౫ాజ ాజ డిపార్ట్మెంట్ చైర్మన్, మానకొండూర్ మీూా గౌరవ శ్రీ కవ్వంపల్లి సత్తన్న గారి దిశనిర్దేశం ప్రకారం,జనగామ జిల్లా ౫ాజ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో,తేది :09-09-2026 నాడు ఎర్రవల్లి గ్రామంలో జరిగిన సంఘటనపైన, బచ్చన్నపేట మండలంలోని,పోలీస్ స్టేషన్ యందు ౫ాజ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ నల్ల మహేందర్ మరియు తన బృందం కలిసి,సిద్దిపేట జిల్లా లోని,మూర్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో ఇటీవల జరిగిన దళితుల అవమానకర సంఘటనపై,సంబంధిత దీ=ా కార్యకర్తలపైన ఫిర్యాదు చేయనైనదిలి

దానికి స్టేషన్ ా× గారు తేదీ : 11-09-2026 నాడు, ఖీ×=:0-3/2026,ద్వారా 296,292,తీ/ఽ 190 దీచీూ, 3(1)(తీ)(ం) ాజ ా ా౫ాూా ాూజు ల ప్రకారం ఖీ×= చేసి తదుపరి విచారణ,రిమాండ్ కోసం,నేరం జరిగిన పోలీస్ స్టేషన్ మూర్కుక్ కు బదిలీ చేయడం జరిగింది,ఖీ×= కాఫీని ఫిర్యాదు దారునికి ఇవ్వడం జరిగింది,అని సవినయంగా తెలుపుతూ ఉన్నాము

వేముల మల్లేశ్ మహారాజ్‌లి
దీఖీూా(జీచీఖ)
కాంగ్రెస్ పార్టీ ాజ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్, జనగామ జిల్లా



నయా జమీందారులకు వ్యతిరేకంగా పోరాడటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు



అన్వేషనేత్రం,సూర్యాపేట సెప్టెంబర్ 12 :

నయా జమీందారులకు కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు.సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా సూర్యాపేట జిల్లా నాగారం మండల కేంద్రంలో నాటి పోరాటయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించి మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం వెట్టి చాకిరి రద్దుకై జరిగిన చారిత్రాత్మక వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సువర్ణ అక్షరాలతో లిఖించ దిగినదని ప్రపంచ ప్రఖ్యాతి కాంచన పోరాటమని పేర్కొన్నారు సాధారణ మహిళగా ఉన్న ఐలమ్మ వినూనూర్ దేశముఖు రామచంద్రారెడ్డి ఆగడాల వ్యతిరేకంగా నిలబడి పోరాడింది తన కుటుంబాన్ని అనేక చిత్ర హింసలు పెట్టి తన భర్తను కొడుకును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి అండతో దేశముకులకు వ్యతిరేకంగా పోరాడి తన పంటను కాపాడుకుంది కడివెండిలో దొడ్డి కొమరయ్య అమరత్వం తో తెలంగాణ పల్లెల్లో అగ్గి రాజు కొని సాయుధ పోరాటం ఉధృతమై గ్రామాలలో పీడిత ప్రజల కంటకులగా మారిన దొరలను భూస్వాములను జాకీర్దారులను తరిమికొట్టి వారి గడీలను భూస్థాపితం చేయడం జరిగింది వారికి అండగా ఉన్న నైజాం నిరంకుశ పాలన నుండి ప్రజల్ని విముక్తి చేసి 3000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను స్థాపించి పది లక్షల ఎకరాలను భూమిని పేదలకు పంచటం ఆనాటి కమ్యూనిస్టు పార్టీ చరిత్ర.నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నయా జమీందారు వ్యవస్థను ప్రోత్సహిస్తున్నదని చిన్న సన్న కారు రైతుల నుండి బలవంతంగా భూములను గుంజుకొని కార్పొరేట్లకు గుత్తా పెట్టుబడిదారులకు గ్రామాలలో కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్లకు కట్టబెడుతుందని విమర్శించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల ను పూర్తిగా తీసుకొని ప్రత్తికరించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి మండల కమిటీ సభ్యులు కడియం కుమారు గుడి పూరి వెంకటేశ్వర్లు ప్రజానాట్యమండలి డివిజన్ కార్యదర్శి బూర్గుల ప్రభాకర్ రైతు సంఘం మండల అధ్యక్షులు తంగెళ్ళ వెంకన్న తంగేళ్ల సుదర్శన్ రెడ్డి బ్రహ్మచారి పాల్గొన్నారు.

పున్న జగదాంబ మృత దేహానికి వేముల పుష్ప నివాళి



యాదాద్రి భువనగిరి,అన్వేషనేత్రం :

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ పున్న నరసింహ సతీమణి పున్న జగదాంబ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రజా గాయిని ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి .. వేముల విపుల్

భువనగిరి,అన్వేషనేత్రం :

యాదాద్రి – భువనగిరి జిల్లా :– రామన్నపేట రామన్నపేట పట్టణంలో రాయల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన “గణనాథుని ఆగమన్ మహోత్సవం” కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ ఈ



సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాయల్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, ఎద్ద ఎత్తున పాల్గొన్నారు.

రసాయన శాస్త్రంలో పీహెచ్.డి. పట్టా పొందిన ఉట్లపల్లి వాసి నామని మార్కండేయ

-రసాయన శాస్త్రంలో చేసిన విశేష పరిశోధనకు గుర్తింపుగా డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ నుండి గవర్నర్ చేతులమీదుగా డాక్టరేట్‌ను ప్రదానం

మిర్యాలగూడ,అన్వేషనేత్రం :

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన నామని మార్కండేయకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన 85వ స్నాతకోత్సవ వేడుకల్లో రసాయన శాస్త్ర విభాగంలో ఆయన పీహెచ్.డి. పట్టాను అందుకున్నారు. రసాయన శాస్త్రంలో చేసిన విశేష పరిశోధనకు గుర్తింపుగా ఈ డాక్టరేట్ లభించింది.

ఆయన పరిశోధన అంశం “సింథసిస్ ఆఫ్ నోవెల్ హెటిరోసైక్లిక్ లైగాండ్స్ అండ్ దెయర్ ట్రాన్సిషన్ మెటల్ కాంప్లెక్స్‌ఎస్ – క్యారెక్టరైజేషన్ అండ్ స్టడీ ఆఫ్ బయోలాజికల్ యాక్టివిటీ ”. ఈ అంశంపై అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్. నవనీత పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనా గ్రంథానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులు, గవర్నర్ చేతులమీదుగా డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ పరిశోధనలో ముఖ్యంగా రుథేనియం లోహ సమ్మేళనాల తయారీ, వాటి నిర్మాణం, రసాయన లక్షణాల అధ్యయనంతో పాటు వాటి జీవసంబంధిత క్రియాశీలతను పరిశీలించారు.హెటెరోసైక్లిక్ సమ్మేళనాలు ఔషధ రసాయన శాస్త్రంలో ఎంతో ప్రాధాన్యత కలిగినవి. వీటికి వివిధ జీవసంబంధిత లక్షణాలు ఉండే అవకాశం ఉన్నందున, కొత్త ఔషధ పదార్థాల అభివృద్ధిలో వీటి



అధ్యయనం ఉపయోగకరంగా ఉంటుంది. రుథేనియం ఆధారిత సమ్మేళనాలు కూడా భవిష్యత్తులో ఔషధ పరిశోధన, క్యాన్సర్ నిరోధక సమ్మేళనాల అభివృద్ధి, ఇతర జీవవైద్య అనువర్తనాల దిశగా పరిశోధనకు ఉపయోగపడే అవకాశాలు కలిగి ఉన్నాయి.

ఈ పరిశోధన ద్వారా కొత్త రసాయన సమ్మేళనాల రూపకల్పన, వాటి లక్షణాల అవగాహన మరియు జీవసంబంధిత కార్యకలాపాలపై విలువైన సమాచారం లభించింది. తద్వారా రసాయన శాస్త్రం మరియు ఔషధ పరిశోధన రంగాల మధ్య అనుసంధానానికి ఈ పరిశోధన దోహదపడుతుంది.

మార్కండేయ ఊట్లపల్లి గ్రామంలో హైస్కూల్ విద్యను, మిర్యాలగూడలో ఇంటర్‌మీడియట్ మరియు డిగ్రీ విద్యను, పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌ను పూర్తిచేశారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి రసాయన శాస్త్రంలో పీహెచ్.డి. పట్టా పొందారు. ప్రస్తుతం ఆయన మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా తనకు జన్మనిచ్చిన స్వర్గీయ తల్లిదండ్రులు శ్రీమతి నామాని కమలమ్మ, శ్రీ కాశయ్యలకు, కుటుంబ సభ్యులకు, సహచర మిత్రులకు, విద్యను బోధించిన గురువులకు, తన పరిశోధనకు మార్గదర్శకత్వం అందించిన పరిశోధనా మార్గదర్శకురాలికి ఆయన పాదాభివందనాలు, కృతజ్ఞతలు తెలిపారు.

బాల్యం నుంచి ఎన్నో కష్టాలను అధిగమించి ఉన్నత విద్యను అభ్యసించి, నేడు డాక్టరేట్ సాధించడం ద్వారా యువతకు స్ఫూర్తిగా నిలిచారని,...విద్యను బోధించిన గురువులు, గ్రామ సర్పంచ్ కొనకంచి చంద్రశేఖర్ రావు, ప్రజలు, యువత, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో పీహెచ్.డి. పట్టా అందుకోవడం తనకు ఎంతో గర్వకారణమైన, చిరస్మరణీయమైన సందర్భమని డా. నామని మార్కండేయ తెలిపారు. ఈ సందర్భంగా తన పరిశోధనకు మార్గదర్శకత్వం అందించిన పరిశోధనా మార్గదర్శకురాలు, ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు, కుటుంబ సభ్యులు మరియు సహచరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రసాయన శాస్త్ర పరిశోధనను సమాజానికి ఉపయోగపడే విధంగా మరింత ముందుకు తీసుకెళ్లడమే తన భవిష్యత్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప



భువనగిరి, అన్వేషనేత్రం సెప్టెంబర్ 12 :

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి అబ్రహం మాతృమూర్తి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.ప్రజా గాయిని ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క తదితరులు ఉన్నారు.

మధుయాష్కి శుభాకాంక్షలు వెల్లువ ఎస్సీ సెల్ నాయకులు



ఆల్ ఇండియా ప్రొఫెషనల్ చైర్మన్ గా నియమితులైన మధుయాష్కి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాహెబ్ నగర్ డివిజన్ కు చెందిన ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ.రాజశేఖర్ సాహెబ్ నగర్ డివిజన్ ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సరస్వతి,ప్రశాంత్ గౌడ్,కొత్త శ్రీధర్ గౌడ్,డాక్టర్.విజయకుమార్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తితో వినాయకుడిని కొలుద్దాం బాధ్యతతో ప్రకృతిని కాపాడుదాం

హైదరాబాద్,అన్వేషనేత్రం:

మట్టి వినాయకుడితో పర్యావరణ పరిరక్షణకు పిలుపు.వినాయక చవితి సందర్భంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పర్యావరణహితమైన మట్టి వినాయకుడిని అందించిన



మంత్రి పొన్నం ప్రభాకర్.ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తూ, మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, పలువురు ఎమ్మెల్యేలతో పాటు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లాలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సుడిగాలి పర్యటన

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు

మేడ్చల్,అన్వేషనేత్రం సెప్టెంబర్ 12 :

మేడ్చల్ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్...నిర్లక్ష్యంవహించిన ఎంఈఓ పైన,అంగన్వాడీ కేంద్రాలకు చిన్న గుడ్లను పంపిన కాంట్రాక్టర్ పై చర్యలకు తీసుకోవాలని ఆదేశించిన సభ్యులు





వోరుగంటి ఆనంద్....మల్కాజిగిరి మేడ్చల్ జిల్లాలో మేడ్చల్,దమ్మాయిగూడ, జవహర్ నగర్,లోని అంగన్వాడీ కేంద్రాలు,స్కూల్స్,హాస్టల్స్,చౌక ధర దుకాణాలను,జిల్లా అధికారులతో కలిసి రాష్ట్ర ఫుడ్ కమిషన్ పరిశీలించినట్లు సభ్యులు ఓరుగంటి ఆనంద్ తెలిపారు.తరువాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో కలిసి ఆహార భద్రత చట్టం 2013 అమలవుతున్న తీరును సమీక్షించడం జరిగింది . నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని 15 రోజుల వరకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ కార్యాలయమునకు పూర్తి నివేదిక పంపియాలని జిల్లా కలెక్టర్ ని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,సభ్యులు ఓరుగంటి ఆనంద్,జ్యోతి,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


జనహృదయనేతకు ఆర్థిక శుభాకాంక్షలు

నల్లగొండ,అన్వేషనేత్రం:

పీఏ మండలం దేవరకొండ నియోజవర్గం మాట ఇస్తే మడమ తిప్పని నైజం... ప్రజల కోసమే నిరంతరం తపించే హృదయం! జన హృదయ నేత, జిల్లా రాజకీయ ఉద్దండుడు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి నాయకత్వం... జిల్లా ప్రగతికి శ్రీరామరక్ష అభిమానులు అన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక



యూఎస్ ఓపెన్‌లో మరో సంచలనం

కర్లోస్ అల్కరాస్?కు క్వార్టర్ ఫైనల్?లో భారీ షాక్

అమెరికన్ ఆటగాడు బెన్ షెల్టన్? చేతిలో ఓటమి


యూఎస్ ఓపెన్?లో మరో సంచలనం నమోదైంది. డిఫెండింగ్ ఛాంపియన్ స్పానిష్ టెన్నిస్ స్టార్ కర్లోస్ అల్కరాస్?కు క్వార్టర్ ఫైనల్?లో భారీ షాక్ తగిలింది. టైటిల్ ఫేవరెట్లలో ఒకడిగా బరిలోకి దిగిన అతడిని బెన్ షెల్టన్ (అమెరికా) ఓడించాడు. సుమారు నాలుగు గంటలపాటు జరిగిన ఈ మ్యాచ్?లో అల్కరాస్?పై బెన్ షెల్టన్ 6-7, 6-1, 6-3, 1-6, 7-6 (10-7) తేడాతో నెగ్గాడు. దీంతో ట్రోఫీని నిలబెట్టుకోవాలని భావించిన అల్కరాస్ ఊహించని ఈ ఓటమితో? ఇంటిబాట పట్టాడు.న్యూయార్క్‌లోని ఆర్థర్ యాశ్ స్టేడియంలో జరిగిన ఈ క్వార్టర్ ఫైనల్? మ్యాచ్‌లో ఎనిమిదో సీడ్ అమెరికన్ ఆటగాడు బెన్ షెల్టన్?తో అల్కరాస్? తలపడ్డాడు. నాలుగు గంటలపాటు ఈ పోరు ఉత్కంఠభరితంగా సాగింది. గాయం తర్వాత నేరుగా ఈ గ్రాండ్?స్లామ్ టోర్నీలో బరిలోకి దిగిన అస్కరాస్ తొలి రౌండ్?లో అతి కష్టంమీద నెగ్గాడు. ఈ సెట్‌ను టై బ్రేక్‌లో గెలుచుకున్నాడు. అయితే తర్వాత రెండు సెట్లలో బెన్ షెల్టన్? జోరు ప్రదర్శించాడు. వరుసగా రెండు, మూడు సెట్లను 6-1, 6-3 తేడాతో గెలుచుకొని ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. పట్టు వదలని అల్కరాస్ నాలుగో సెట్‌లో అద్భుతంగా పుంజుకున్నాడు. ఆధిపత్యం ప్రదర్శిస్తూ 6-1తో సెట్‌ను గెలుచుకున్నాడు. ఇక నిర్ణయాత్మకమైన ఐదో సెట్ తీవ్ర ఉత్కంఠతకు దారి తీసింది. పోటీ హోరాహోరీగా సాగింది. ఈ ఇద్దరు 6- 6తో సమంగా నిలిచారు. దీంతో గేమ్ టై- బ్రేక్‌కు వెళ్లింది. అయితే టై- బ్రేక్‌లో షెల్టన్ 10-7తో గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. కాగా, అల్కరాజ్‌పై షెల్టన్‌కు ఇదే తొలి విజయం కావడం విశేషం. 23 ఏళ్ల అల్కరాస్ తమ కెరీర్?లో ఎనిమిదో గ్రాండ్?స్లామ్ టైటిల్ గెలవాలనే ఆశతో టోర్నమెంట్‌లో అడుగుపెట్టాడు. కానీ, ఈ ఓటమితో ఆ కల చెదిరిపోయింది. కాగా, అల్కరాస్ ఇప్పటిదాకా రెండుసార్లు (2022, 2025) ఖూ ఓపెన్ టైటిల్ దక్కించుకున్నాడు. దీంతోపాటు ఒకసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ (2026), రెండుసార్లు ఫ్రెంచ్ ఓపెన్ (2024, 2025), రెండుసార్లు వింబుల్డన్ (2023, 2024) గ్రాండ్?స్లామ్? టైటిళ్లు సాధించాడు. మరోవైపు ఇంకో క్వార్టర్ ఫైనల్?లో టియాఫో - మికెల్సన్ తలపడ్డారు. నాలుగున్నర గంటలపాటు సాగిన ఈ మ్యాచ్?లో మికెల్సన్?పై 5-7, 3-6, 7-5, 6-3, 7-6 (10-6) తేడాతో టియాఫో విజయం సాధించి సెమీస్?కు దూసుకెళ్లాడు.ఇక సెమీఫైనల్‌లో ఫ్రాన్సెస్ టియాఫోతో షెల్టన్ తలపడనున్నాడు. 23 ఏళ్ల షెల్టన్ తన మొదటి గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. అతను ఇప్పటివరకు మేజర్? గ్లాండ్?స్లామ్ టైటిల్ నెగ్గలేదు. 2025 ఆస్ట్రేలియన్ ఓపెన్, 2023 ఖూ ఓపెన్ సెమీఫైనల్స్ వరకు వెళ్లడం అతడికి అత్యుత్తమ ప్రదర్శనలు.ఇదే టోర్నమెంట్?లో రీసెంట్?గా సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్?కు తొలి రౌండ్?లోనే ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. అతడిని మారియానో ??నావోన్? (అర్జెంటీనా) 7-6, 5-7, 6-4, 2-6, 6-1 తేడాతో ఓడించి సంచలనం సృష్టించాడు.

టైటిల్ దిశగా దూసుకెళ్తున్న ఈస్ట్ జోన్

దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో ఈస్ట్ జోన్ ఆధిపత్యం మూడో రోజు కూడా కొనసాగింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్ (270) డబుల్ సెంచరీతో 708 పరుగుల భారీ స్కోరు సాధించిన ఈస్ట్ జోన్, ఆ తర్వాత బౌలింగ్‌లోనూ సౌత్ జోన్‌ను ఇబ్బంది పెడుతోంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి సౌత్ జోన్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసి, ఇంకా 466 పరుగులు వెనుకబడి ఉంది. బ్యాటింగ్‌కు సహకరిస్తున్న పిచ్‌పై మహమ్మద్ షమీ, ముకేష్ కుమార్‌లు తమ బౌలింగ్‌తో సౌత్ జోన్ టాప్ ఆర్డర్‌ను పడగొట్టారు. సౌత్ జోన్ ఓపెనర్ నారాయణ్ జగదీషన్ (32) వేగంగా పరుగులు సాధించే ప్రయత్నం చేసి ముకేష్ కుమార్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత మంచి ఫామ్‌లో ఉన్న దేవదత్ పడిక్కల్ (62) హాఫ్ సెంచరీ బాది నిలకడగా ఆడాడు. షేక్ రషీద్ (27)తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేస్తుండగా, సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ రివర్స్ స్వింగ్‌తో రషీద్‌ను ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేశాడు. ఆ వెంటనే పడిక్కల్‌ను ముకేష్ కుమార్ డీప్ స్క్వేర్ లెగ్‌లో క్యాచ్ ఔట్ చేయడంతో సౌత్ జోన్ కోలుకోలేని దెబ్బతింది. ఈ మ్యాచ్‌లో మరొక ప్రధాన ఆకర్షణ 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ డీఆర్ఎస్ నిర్ణయాలు. కెప్టెన్ ఇషాన్ కిషన్ మైదానం వెలుపల ఉన్న సమయంలో స్టాండ్-ఇన్ కెప్టెన్‌గా వ్యవహరించిన సూర్యవంశీ, మైదానంలో చురుగ్గా నిర్ణయాలు తీసుకున్నాడు. రికీ భుయ్ క్యాచ్ ఔట్ విషయంలోనే కాకుండా, షమీ బౌలింగ్‌లో రవిచంద్రన్ బ్యాట్ అంచుకు బంతి తగిలిన విషయాన్ని కీపర్ సహాయంతో గుర్తించి సూర్యవంశీ రివ్యూ తీసుకున్నాడు. అల్రౌండ్‌లో ఎడ్జ్ అయినట్లు తేలడంతో రవిచంద్రన్ (23) వెనుతిరగాల్సి వచ్చింది. వికెట్లు పడుతున్నా.. సౌత్ జోన్ సారథి తిలక్ వర్మ పోరాడుతున్నాడు.

రంజీ ట్రోఫీ షెడ్యూల్ మార్పులపై గవాస్కర్ ఆగ్రహం

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) రూపొందించిన దేశవాళీ షెడ్యూల్‌పై టీమ్ ఇండియా దిగ్గజ మాజీ సారథి సునీల్ గవాస్కర్ తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన రెడ్ బాల్ టోర్నీ రంజీ ట్రోఫీని బోర్డు చిన్నచూపు చూస్తోందని విమర్శించాడు. ప్రస్తుత క్యాలెండర్ ప్రకారం రంజీ ట్రోఫీని రెండు దశలుగా విభజించి, వాటి మధ్యలో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీలను నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఈ షెడ్యూలింగ్ గందరగోళంపై స్పోర్ట్స్‌స్టార్ కాలమ్‌లో గవాస్కర్ స్పందిస్తూ, "ఒక వైట్ బాల్ టోర్నమెంట్ కోసం రెడ్ బాల్ టోర్నమెంట్‌ను మధ్యలోనే ఎలా ఆపేస్తారు? ఇది ఆటగాళ్ల రిథమ్, మొమెంటమ్‌ను పూర్తిగా నాశనం చేస్తుంది" అని ఆవేదన చెందాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీని సెప్టెంబర్‌లోనే నిర్వహించవచ్చని, కానీ ఐపీఎల్ వేలానికి సమీపంలో ఉండాలనే ఉద్దేశంతోనే బీసీసీఐ ఇలా చేస్తోందని గవాస్కర్ విమర్శించాడు. "రంజీ ట్రోఫీ తరహాలోనే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని కూడా క్వార్టర్ ఫైనల్ వరకు ఆడి, కొద్ది వారాల విరామం తర్వాత సెమీస్, ఫైనల్స్ నిర్వహించవచ్చు కదా? అలా చేయరు. ఎందుకంటే ఈ టోర్నీ ముగిసిన వెంటనే ఐపీఎల్ వేలం జరుగుతుంది. ఒకవేళ వేలం రెండు నెలల తర్వాత జరిగినా ఫ్రాంచైజీలు ప్రతిభావంతులైన ఆటగాళ్లను మరిచిపోరు" అని అతడు తెలిపాడు. ఆట అసలు సిసలైన పునాది అయిన ఫస్ట్ క్లాస్ క్రికెట్‌ను పక్కనపెట్టి లీగ్‌లకు ప్రాధాన్యత ఇవ్వడం సరైంది కాదని తెలిపాడు. ప్రస్తుత బీసీసీఐ వ్యవస్థలో అనుభవం లేని వ్యక్తుల జోక్యం పెరగడం వల్లే ఇలాంటి తప్పుడు నిర్ణయాలు వస్తున్నాయని గవాస్కర్ విమర్శించాడు. గతంలో బోర్డులో టెక్నికల్ కమిటీ, ఫిక్చర్స్ కమిటీ ఉండేవని గుర్తుచేశాడు. "గతంలో మాజీ ఆటగాళ్లు, సీనియర్ అంపైర్లు, అనుభవజ్ఞులైన నిర్వాహకులు ఆ కమిటీల్లో సభ్యులుగా ఉండి మ్యాచ్‌ల నిర్వహణ సజావుగా సాగేలా చూసేవారు. అలాంటి అనుభవజ్ఞుల సేవలను మళ్లీ వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత భారత క్రికెట్ వ్యవస్థ కాస్త దారితప్పింది, సరైన నిపుణుల సలహాలతో దాన్ని సరిచేయాలి" అని సూచించాడు. టెస్ట్ క్రికెట్‌కు ఆటగాళ్లను అందించే రంజీ ట్రోఫీ ప్రాధాన్యత ఏమాత్రం తగ్గకుండా చూడాలని, షెడ్యూలింగ్ లో నిలకడ లేకపోతే యువ క్రికెటర్ల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడుతుందని గావస్కర్ అభిప్రాయపడ్డాడు.



RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక





అతన్ని ప్రేమించి మోసపోయా..

విలక్షణ నటిగా గుర్తింపు తెచ్చుకుని దక్షిణాదిలోని అన్ని భాషల్లో సత్తా చాటుతున్నారు ఐశ్వర్య లక్ష్మీ. నటనే కాదు ఏ విషయంపై అయినా కుండబద్ధలు కొట్టినట్లు మాట్లాడటం ఆమె స్టైల్. ఎవరు ఏమనుకున్నా సరే తన మనసులో ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడతారు ఐశ్వర్య. కొద్దిరోజుల క్రితం పెళ్లి, సహజీవనం విషయంలో ఆమె మాట్లాడిన మాటలు హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా రిలేషన్‌పై ఐశ్వర్య చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. కేరళకు చెందిన ఐశ్వర్య లక్ష్మీ.. మెడిసిన్ చదువుకున్నారు. అయితే డాక్టర్ కాకుండా యాక్టింగ్ వైపు వచ్చారు. అప్పటికే మోడలింగ్ చేస్తూ పలు టాప్ బ్రాండ్స్‌కు సంబంధించిన వాణిజ్య ప్రకటనల్లో నటించారు. 2017లో నవిన్ పౌలే సరసన నటించే అవకాశం ఐశ్వర్యకు దక్కింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి గుర్తింపు రావడంతో పాటు మలయాళ, తమిళ భాషల్లో అనూహ్యంగా బిజీ అయ్యారు. మాయానంది, వారాతన్, పొన్నియన్ సెల్వన్, అమ్ము, కుమారి, గట్టా కుస్తీ, హలో మమ్మీ, మామన్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు.

సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన స్వగత కృష్ణన్

తమిళ సినీ పరిశ్రమలో ఓ పోస్ట్ చర్చనీయంగా మారింది. ప్రముఖ గాయని స్వగత కృష్ణన్ చేసిన తాజా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పేరు ప్రస్తావించకుండా ఓ వ్యక్తిపై ఆమె సంచలన ఆరోపణలు చేసింది. ఆ వ్యక్తి మహిళలపై లైంగిక దాడులు, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్, బలవంతపు మత మార్పిడి చేశాడని, అలాంటి వ్యక్తికి ఇండస్ట్రీ కి సపోర్టుగా నిలిచిందని అసంతృప్తి వ్యక్తం చేసింది.సింగర్ స్వగత కృష్ణన్ గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు ఎదురైన చేదు అనుభవాలను వెల్లడించింది. ఓ సంగీత దర్శకుడి స్టూడియోలో తనను లైంగిక వేధించాడనీ, స్టూడియోలో సౌండ్‌ప్రూఫ్ గది, సీసీటీవీ కెమెరాలు ఉన్నాయని.. అక్కడ జరిగిన ఘటనను రికార్డు చేసి, ఆ ఫుటేజ్‌ను ఉపయోగించి తనను బెదిరించారని ఆమె పేర్కొన్నారు. తనకు మాత్రమే కాకుండా మరికొంతమంది మహిళలకు కూడా ఇదే వ్యక్తి వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయని స్వగత ఆరోపించారు. ఈ పరిణామాల కారణంగానే తాను చెన్నైని విడిచి రిషికేశ్‌కు వెళ్లినట్లు వెల్లడించారు. ఇప్పుడు స్వగత చేసిన తాజా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీతో ఆ వ్యవహారం మరోసారి చర్చలోకి వచ్చింది. పేరు చెప్పకుండా ఓ వ్యక్తిపై సంచలన ఆరోపణలు చేసింది. పలువురు బాధిత మహిళలు ఆరోపణలు చేసినప్పటికీ ఆ వ్యక్తికి సినీ పరిశ్రమలో మద్దతు లభిస్తుంది. ఆ వ్యక్తి ప్రస్తుతం తన సామాజిక ప్రతిష్ట, పీఆర్, ప్రజాభిప్రాయం గురించి ఇంటర్వ్యూలు ఇస్తుండటం ఎలా సాధ్యమవుతోందని ఆమె ప్రశ్నించారు. ఒకవైపు ఇలాంటి ఆరోపణలు ఉండగా.. మరోవైపు పరిశ్రమలో అతడికి గౌరవం, స్వాగతం లభిస్తుండటంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేసింది. స్వగత తాజా పోస్టులో మరో కీలక విషయాన్ని ప్రస్తావించింది. ఆ వ్యక్తి ప్రస్తుతం ఓ భక్తి ప్రధానమైన సినిమాకు సంగీతం అందిస్తున్నారని తెలిపింది. ఈ ఒక్క అంశం సోషల్ మీడియాలో చర్చకు మరింత ఆజ్యం పోసింది. అంతే కాదు.. తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని బహిరంగ కార్యక్రమాలకు ఆహ్వానించడం, వేదికపై అతడికి కేక్ తినిపిస్తున్నారనీ తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో సినీ పరిశ్రమ ఎవరి పక్షాన నిలబడుతుందనీ ప్రశ్నించింది. ఇక చివరిలో 'నెక్స్ట్..' అంటూ తన ట్వీట్ ముగించింది సింగర్ స్వగత. ఇలాంటి ఉత్కంఠ రేపడంతో త్వరలో మరిన్ని వివరాలను వెల్లడించబోతున్నారా? ఇప్పటివరకు చెప్పని విషయాలను బయటపెట్టబోతున్నారా? అనే చర్చ మొదలైంది. ఇప్పటికే ఆమె గత ఆరోపణలపై కూడా సోషల్ మీడియాలో చర్చ జరిగిన నేపథ్యంలో.. తాజా పోస్టు మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా ఆమె తదుపరి పోస్టులో ఏదైనా వ్యక్తి పేరు లేదా కీలక ఆధారం బయటపెడతారా అన్నదే ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

'సీక్రెట్ సోల్జర్' నుంచి సాంగ్ రిలీజ్

నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా తెరకెక్కుతున్న సినిమా 'సీక్రెట్ సోల్జర్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై అక్కి విశ్వనాథ్ రెడ్డి దర్శకత్వంలో స్పై డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుంది. కమల్ కామరాజు, రఘుబాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్.. పలువురు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు.ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజయిన సాంగ్స్, టీజర్, ట్రైలర్స్ అంచనాలు పెంచగా తాజాగా ఈ సినిమా నుంచి ఓయ్ ఓయ్.. అంటూ సాగే సాంగ్ ని రిలీజ్ చేశారు. కార్తీక్ రోడ్రిగ్జ్ సంగీత దర్శకత్వం అందిస్తూ రెహమాన్ రాసిన ఈ సాంగ్ ని కార్తీక్ స్వయంగా పాడాడు. ఈ సినిమా సెప్టెంబర్ 18న థియేటర్స్ లో రిలీజ్ కానుంది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434